# గర్ల్‌ఫ్రెండ్

– మల్లం శ్రీహరి

'కాలింగ్ బెల్' మ్రోగడంతో వెళ్ళి తలుపు తీసింది 'రమ్య'
ఎదురుగా 'మధు'
"హలో రమ్యా!" అంటు లోపలికి వచ్చాడు మధు.
"హాయ్! నీకోసమే ఎదురు చూస్తున్నాను" చిలిపిగా అంది.
"ఏమిటీ ఆఫీసుకు రాలేదు?"
"ఈ రోజు 'మా ఆయన' ఆఫీసు పని మీద వైజాక్ వెళ్ళాడు" చెప్పింది ముసిముసిగా నవ్వుకుంటు.



"వ్యాట్?" రఘు ఊరేళ్ళాడా: అయితే ంకేం! ఈ రోజంతా నువ్ నా సొంతం న్నమాట" అంటు ఆమె రెండు భుజాలపై చేతులు బిగించి తన కేసి బలంగా హత్తు కున్నాడు.

ఆమె కూడా అతడి మెడ చుట్టు చేతులు వేసింది. తాపంతో అదురుతున్న ఆమె పెదాలను అందుకున్నాడు.

"రాగానే విజృంభిస్తున్నారు ఏమిటి విశేషం?" అంది అతణ్ణి విడిపించుకుంటు.

"ఎదురుగా ఇంత అందాల రాశిని పెట్టుకొని ఏమి చేయకుండా ఎలా ఊరుకోగలము. అలా ఊరు కుంటే మా మగ జాతికే అవమానం కాదా?" కొంటెగా అన్నాడు.

"కొత్తగా చూస్తున్నావా ఈ అందాలు?" నవ్వుతూ అంది.

"యస్! రోజు రోజుకీ నీలో కొత్త అందాలు కనిపిస్తూ, నన్ను పిచ్చివాణ్ణి చేస్తున్నాయ్." అంటు గట్టిగా కౌగిలి బిగించాడు.

"ప్లీజ్! ముందు ఏదైనా సినిమాకెళ్దాం!" అంది గారాబంగా.

"నో, నో! ఏ సినిమా చూసినా ఏముందోయ్ గర్వకారణం. సగం ఆట హీరోయిన్ గుండెలు, సగం ఆట హీరో గుద్దులు తప్ప?" చెప్పాడు మధు.

"అయితే ఇప్పుడేం చేద్దాం?" అంది చిలిపిగా.

"కాకరకాయ కబుర్లు చెప్పకు" అంటు ఆమెపై ముద్దుల వర్షం కురిపించాడు. ఇద్దరిలో కోరికలు రాజుకున్నాయి. వెంటనే 'బెడ్‌పైకి' చేరు కున్నారు.

అరగంట తర్వాత స్వేదంతో ఇద్దరి శరీరాలు విడి పోయాయి.

"కాఫీ తీసుకొస్తాను మొహం కడుక్కోండి" చెప్పి సిగ్గుతో కిచెన్‌లోకి వెళ్ళింది రమ్య.

సరిగ్గా అప్పుడు మ్రోగింది టెలిఫోన్.

"హలో!" అన్నాడు మధు.

"హాయ్ రఘు డియర్! నీకో శుభవార్త చెప్పనా?" కొంటెగా అంది టెలిఫోన్‌లో ఆడ కంఠం.

"ఏంటది?" ఆశ్చర్యంగా ప్రశ్నించాడు.

"మా శ్రీవారు అర్జంటు పని మీద పూనె వెళ్ళాడు. ఇక ఈ రోజంతా మనదే" సంతోషంగా చెప్పిందామె.

'అదిరిపోయాడు మధు.'

'అయితే రమ్య భర్తకు కూడా వేరే 'గర్ల్‌ఫ్రెండ్' ఉందన్నమాట' మనసులో అనుకున్నాడు.

"ఏమిటి మాట్లాడవ్? ఒంట్లో బాగో లేదా?"

"నో, నో!" అన్నాడు కంగారుగా రిసీవర్‌కు కర్చీఫ్ అడ్డం పెట్టి.

"అదేమిటి వాయిస్ మారింది?" అనుమానంగా అడిగింది.

"అది... అది... జలుబు చేసిందిగా! అందుకే" అన్నాడు సడన్‌గా.

"ఇట్సాల్ రైట్! ఎక్కడ కలుసుకుందాం మనం?"

"నువ్వే చెప్పు?"

ఓ.కే! సరిగ్గా అయిదు గంటలకు ట్యాంక్ బండ్ మీద! నీకోసం ఎదురు చూస్తుంటాను" చెప్పింది 'రఘు గర్ల్ ఫ్రెండ్'.

"అలాగే!" అన్నాడు మధు.

"థాంక్స్ డియర్! ప్చ్... ప్చ్...." తీయటి ముద్దు ఇచ్చి ఫోన్ పెట్టేసింది.

"ఎవరిదా ఫోన్?" కాఫీ అతనికిస్తు అడిగింది రమ్య.

"అది... అది... రాంగ్ నెంబర్" అన్నాడు కంగా రుగా.

"అదేంటి కంగారుపడ్తున్నావ్?" అడిగింది ఆశ్చర్యపోతు.

"సారీ! అర్జంటుపనొకటి జ్ఞాపకం వచ్చింది. మళ్ళీ కలుస్తాను" అంటూ కాఫీ త్రాగ కుండానే గబ, గబ వెళ్ళిపోయాడు

వింతగా ఉన్న అతని ప్రవర్తన అర్థంగాక ఆశ్చర్యపోయింది రమ్య.

* * * *

టెలిఫోన్ సుందరి చెప్పిన అడ్రసు ప్రకారం ట్యాంక్ బండ్ చేరుకున్నాడు మధు.

టైం చూసుకున్నాడు. అయిదు గంటల పది నిమిషాలు. చెప్పిన స్థానంలో ఎదురు చూస్తూ కూర్చున్న ఆమెను చూశాడు.

అంతే.....

షాక్‌తో కొయ్యబారిపోయాడు.

రఘు కోసం ఎదురు చూస్తోన్న గర్ల్ ఫ్రెండ్ ఎవరో కాదు!

మధు భార్య జయలక్ష్మి....